పలువురికి మాజీ మంత్రి పరామర్శ

పెబ్బేరులో బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 : పట్ట ణంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు అనారో గ్యానికి గురికావడంతో విషయం తెలుసు కున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. 30వ వార్డుకు చెందిన వెంక టరమణ భార్య శాంతమ్మ మృతిచెందగా ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 32వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎరుకలి వెంక టయ్య తండ్రి బాలయ్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీ ధర్, రమేశ్‌గౌడ్, అశోక్, నాగన్న, పరం జ్యోతి, సత్యం, రాము ఉన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, సెప్టెంబర్ 12 : మాజీ మం త్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం పె బ్బేరు మండలంలోని పలువురిని పరా మర్శించారు. వై.శాఖాపురంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రవీందర్‌రెడ్డి ఇటీ వల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోగా ఆయన ఇంటికెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మాజీ వార్డు మెంబర్ నడిపి బాలస్వామి మృతిచెండ డంతో వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వనం రాములు, నా యకులు పెద్దింటి వెంకటేశ్, జూదం వెం కటేశ్, యాదగిరి, నాగిరెడ్డి, వెంకటన్న గౌడ్, పరమేశ్‌నాయా పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతిక పరిశోధనపై అవగాహన

విద్యార్థులకు శాస్త్ర, సాంకేతిక పరిశోధనపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

గోపాల్‌పేట, సెప్టెంబర్ 12 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం భారత రసా యన, సాంకేతిక పరిశోధన సంస్థ హైద రాబాద్‌లో పని చేస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థి, శాస్త్ర వేత్త డాక్టర్ కృష్ణయ్యతోపా టు ఆ సంస్థలో పనిచేస్తున్న శాస్త్రవేతలు వెజిటబుల్ వేస్ట్ ద్వారా కరెంట్ ఉత్పత్తి, డ్రై బ్యాటరీలు, రీసైక్లినింగ్ వంటి వాటిపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో శాస్త్రవేతలు వత్సల రాణి, ప్రసన్న, మో హన్ గోర్లే, సందీప్ మోహన్, చక్రవర్తి, శశికాంత్ పటేల్, పూజాశర్మ, వెంకట మో హన్, సురేశ్, ప్రియాంక, జయలక్ష్మి, కరి యాన, సాయినాథ్ హెచ్ఎం రమాకాంత్ ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

చట్టాన్ని అతిక్రమిస్తే శిక్షలు తప్పవు

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి శ్రీలత

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 : సమా జంలో చట్టాన్ని అతిక్రమిస్తే శిక్షలు తప్ప వని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీలత అన్నారు. జిల్లా న్యాయ సేవాధికా ర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రావూస్ జూనియర్ కళాశాలలో గురువా రం విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ మైనర్లకు వాహనాలను ఇవ్వకూడ దని వారు వాహనాలు నడిపితే యజమా నులు, బాధ్యులపై కేసులు నమోదవుతా యని తెలిపారు. విద్యతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నేర ర హిత సమాజ నిర్మాణం కోసం భాగస్వా ములు కావాలన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ కౌన్సిల్ సభ్యులు ఉత్తర య్య, శ్రీదేవి, సఖి కేంద్రం నిర్వాహకురా లు కవిత, కృష్ణయ్య, నరేంద్రబాబు, కళా శాల ప్రిన్సిపాల్ రాంకుమార్ ఉన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మూలమల్లలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఆత్మకూరు, సెప్టెంబర్ 12: పోషకాహా రంతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత అన్నారు. పోషణ మాసాన్ని పురస్కరించుకొని గురువారం మండలంలోని మూలమల్ల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు అవ గాహన కల్పించారు. ఈసందర్భంగా ఆ మె మాట్లాడుతూ గర్భిణులు, బాలింత లు, కిశోర బాలికలకు అంగన్‌వాడీ టీచ ర్లు పౌష్టికాహారం, బాలామృతం ప్రాము ఖ్యతను వివరించారు. అనంతరం చిన్నా రులు, బాలింతలు, గర్భిణులు, కిశోరబా లికల బరువులు, కొలతలు తీశారు. పోష ణమాసం ప్రతిజ్ఞను చదివి వినిపించారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్ వాడీ టీచ ర్లు రాణి, సంధ్య, విజయలక్ష్మి, రఫీకా, ఖాజీమా, బాలకిష్టమ్మ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రాప్ బుకింగ్ క్షేత్రస్థాయిలో చేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 : క్రాప్ బుకింగ్ క్షేత్రస్థా యిలో పర్యటించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవ సాయ శాఖకు సంబంధించిన క్రాప్ బుకింగ్, రుణమాఫీ కానీ రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్, ఎరువుల వాడకం, అధిక వర్షాల వల్ల పంట నష్టం అంచనాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటించి క్రాప్ బుకింగ్ చేయకపోతే ఎరువుల సరఫరా, పంట కొను గోలు తదితర సూక్ష్మ ప్రణాళికలు తప్పుతాయన్నారు. ఏఈ వోలు క్షేత్రస్థాయిలో వెళ్లకుండా ఇంటిదగ్గర కూర్చొని క్రాప్ బుకింగ్ నమోదు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. వారం రోజుల్లో క్రాప్ బుకింగ్ పూర్తిచేయాలని సూచించారు. వ్యవసాయ రుణమాఫీ కానీ రైతుల ఫ్యామిలీ గ్రూపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ఏవోలను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 11వేల మెట్రిక్ టన్నుల ఎరువులు నిల్వ ఉన్నాయని రైతులు ఎరువుల వాడకంపై ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కల్పించాల న్నారు. జొన్న కంకులు రైతులు రోడ్లపై వేయకుండా వ్యవ సాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వర్షాల వల్ల 33శాతానికి పైగా నష్టం జరిగితే పంట నష్టం కింద పరిగణించాలని సూచించారు. కార్యక్రమంలో డీఏవో గోవింద్‌నాయక్, ఏడీఏ కొత్తకోట దామోదర్, ఏడీఏ శివనా గిరెడ్డి, ఏవోలు , ఏఈవోలు ఉన్నారు.

రుణమాఫీ కానీ రైతులు ఏవోను సంప్రదించాలి

రుణమాఫీ కానీ అర్హులైన రైతులు ఏవోను సంప్రదించి తమ ఫ్యామిలీ గ్రూపింగ్ చేసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఏవోలను సంప్రదించి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించి వచ్చే నాలుగు, ఐదురోజుల్లో ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు.

ఎఫ్‌సీఐకి మిల్లర్లు ధాన్యం ఇచ్చేలా చూడాలి

ఎఫ్‌సీఐకు మిల్లర్లు ఇవ్వాల్సిన ధాన్యం రోజుకు 40ఏసీ కేలు ఇచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించా రు. కలెక్టరేట్ చాంబర్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులతో గురువారం బి య్యం అప్పగింతపై సమీక్ష నిర్వహిం చారు. ఇప్పటి వరకు ఇవ్వాల్సిన ధా న్యం ఎంత అనే దానిపై మిల్లు వారీగా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికి జిల్లా నుంచి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా, సివిల్ సప్లయ్ శాఖకు ఇవ్వాల్సిన ధాన్యం చాలా పెండింగ్ ఉందని అం దువల్ల వచ్చే 20రోజులు రోజుకు 40 ఏసీకేల చొప్పున బియ్యం ఇచ్చే విధం గా చర్యలు తీసుకోవాలని డీటీలను ఆదేశించారు. ఇందులో ఉప్పుడు బియ్యం రోజుకు 15 ఏసీకేలు ఇచ్చే విధంగా సివిల్ సప్లయ్ అధికారి, డీఎం సివిల్ సప్లయ్ బాధ్యత తీసుకోవా లన్నారు, మిగిలిన 25ఏసీకేల ముడి బి య్యం బాధ్యతలను ముగ్గురు డీటీలకు అప్పగించారు. బియ్యం బాగా ఇచ్చే మి ల్లులకు ప్రోత్సాహకం అందజేస్తామని, ఇవ్వని రైస్ మిల్లులు బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. సెలవుతో సం బంధం లేకుండా ప్రతిరోజూ 40ఏసీకేల ధాన్యం ఎఫ్‌సీఐకి వెళ్లేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావే శంలో అదనపు కలెక్టర్ ఎం.నగేశ్, జిల్లా సివిల్ సప్లయి అధి కారి విశ్వనాథ్, డీఎం షేక్ ఇర్ఫాన్, తాసీల్దార్ మదన్‌మో హన్, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

రూ.24కోట్లతో జేఎన్టీయూ నూతన భవన నిర్మాణం

• ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 : జేఎన్టీయూ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.24కోట్లు మంజూరయ్యా యని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలను గురువారం ఆయన సందర్శించి కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసు కున్న గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యశీలారెడ్డి, జానకీరాం, ప్రిన్సిపాల్ ఉన్నారు.అలాగే జిల్లా కేంద్రంలోని జంగిడిపురం, ఐజయ్య కాలనీ, రామాలయం, నందిహిల్స్ , కేడీఆర్ నగర్, బసవ న్నగడ్డ, రాంనగర్ కాలనీ, బ్రహ్మంగారి వీడి, రాయిగడ్డ, పాతబజారు, గాంధీనగర్ కాలనీలో ఏర్పాటు వినాయక మండపాల్లో గణనాథులపు ఎమ్మెల్యే మేఘారెడి దర్శించు కుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు సతీశ్‌కు మార్, మండపాల నిర్వహకులు తదితరులు ఉన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

గోపాల్‌పేట, సెప్టెంబర్ 12 : విద్యార్థులు చదు వుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మండలంలోని బుద్దారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన పరిశీలించారు. పాఠశాలలో శిథిలావస్థకు చేరు కున్న తరగతి గదులను పరిశీలించిన ఆయన వెంటనే వాటిని తొలగించి నూతన గదుల నిర్మా ణాలకు కావాల్సిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి దృష్టికి తీసుకురాగ, అందుకు కలె క్టర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలి పారు. అనంతరం ఆయన పాఠశాల విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రగతిని తెలుసుకున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

రేవల్లి మండలంలోని కేశంపేటకు చెందిన అనంతమ్మ, ఏదుల మండల కేంద్రానికి చెందిన బాలయ్య అనారో గ్యంతో మృతి చెందగా మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల ఇన్‌చార్జి మంద సత్యశీలారెడ్డి, నాయకులు పర్వతాలు, చంద్రయ్య, సురేశ్‌గౌడ్, పెంటారావు ఉన్నారు.



ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి

నీటి కుంటలో పడి రైతు మృతి

మల్దకల్, సెప్టెంబర్ 12 :నీటికుంటలో పడి రైతు మృతి చెందిన ఘటన మండలంలోని మేకలసోంపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ముష్టి మునిస్వామి (35) రోజు మాదిరి గానే బర్రెలను మేపటానికి వెళ్లాడు. ఈ క్రమంలో బర్రెలకు నీటిని తాపటానికి వెళ్లగా ఆనుకోకుండా నీటికుంటలో పడి మృతి చెందాడు. పొలాలకు వెళ్లే రైతులకు కుంటలో మృత దేహం కనబడడంతో గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. దీంతో గ్రామస్తులు మృతదేహాన్ని బయటి తీసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు శవాన్ని ఇంటికి తీసుకొచ్చారు. మృతుడికి భార్య సువర్ణతో పాటు కుమారుడు ఉన్నాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ టీసీ ప్రభాకర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అమరచింత, సెప్టెంబర్ 12: రోడ్డుప్రమాదంలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలైన ఘటన బుధవారం రాత్రి పట్టణంలోని వైన్‌షాప్ ఎదుట చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం పట్టణంలోని కుర్వవీధికి చెందిన రవి, వెంక టేశ్ పట్టణ శివారులో నిలిపి ఉంచిన గొర్రెల మంద వద్దకు బైక్‌పై వెళ్తుండగా, ఆత్మకూర్ నుంచి అమరచింతకు క్రాంతి కుమార్ అనే వ్యక్తి మరో బైక్‌పై వస్తుండగా రెండు వాహ నాలు వైన్‌షాప్ వద్ద బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రవి అనే యువకుడికి చెవి భాగంలో తీవ్ర గాయం కాగా, క్రాంతికు మార్ ముఖానికి గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ప్రైవేట్ వాహనంలో ఆత్మకూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా ప్రథమ చికిత్స చేసిన వైద్యులు ఇద్ద రిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ కు తర లించినట్లు తెలిపారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఈవిషయంపై ఎస్సై సురేశ్‌ను వివరణ కోరగా ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని, ఇరు కుటుంబాల సభ్యులు దవాఖానలో ఉన్నట్లు తెలిసింది. ఫిర్యాదు వస్తే కేసు నమోదు చేసి విచారణ చేస్తామన్నారు.

మద్యం బాబులకు జరిమానా

ఉండవెల్లి, సెప్టెంబర్ 12 : మండలంలోని పుల్లూరు శివారులో పబ్లిక్ ప్లేస్‌లో మద్యం సేవిస్తున్న 17మందిని అరెస్టు చేసి అలంపూర్ కోర్టులో గురువారం హాజరుప ర్చారు. ఈ సందర్భంగా జడ్జి కవిత విచారణ నిర్వహించి ఒక్కొక్కరికి రూ. వెయ్యి చొప్పున మొత్తం రూ.17 వేలు జరి మానా విధించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న ముగ్గురికి రూ.ఆరు వేల జరిమానా విధించి నట్లు ఏఎస్సై సుబ్బారెడ్డి తెలిపారు.

అంబులెన్స్‌లోనే మహిళ ప్రసవం

పెబ్బేరు, సెప్టెంబర్ 12 : పెబ్బేరు మండలంలో ఓ నిండు గర్భిణి అంబులెన్స్‌లోనే ప్రసవించిన ఘటన చోటు చేసుకు న్నది. రాంపురం గ్రామానికి చెందిన ఉసేన్‌బీకి పురిటి నొప్పు లు రావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. మహిళను అంబులెన్స్‌లో పెబ్బేరు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పండంటి మగబిడ్డకు జన్మ నిచ్చింది. అంబులెన్స్ సిబ్బంది ఆమెను దవాఖానలో చేర్పించగా, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు.

ఇసుక తరలిస్తున్న మినీ టిప్పర్ పట్టివేత

ఎర్రవల్లి చౌరస్తా, సెప్టెంబర్ 12 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మినీ టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు. ఆ యన కథనం ప్రకారం ఇటిక్యాల పీఎస్ పరిధి లోని సాతర్లలో గురువా రం తెల్లవారు జామున బ్లూకోర్టు డ్యూటీ చేస్తు న్న కానిస్టేబుళ్లు శ్రీను, మున్వర్‌పాషా రాజోళి నుంచి సాతర్లకు ఎలాం టి అనుమతులు లేకుం డా ఇసుకను తరలిస్తు న్న మినీ టిప్పర్‌ను పట్టు కొని స్టేషన్‌కు తరలించా రు. అనంతరం డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

ఎల్ ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 : ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆ దేశించారు. అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో ఎల్ఆర్ఎస్‌పై మున్సిపల్ సిబ్బందికి గురువారం దిశా నిర్దేశం చేశారు. అక్ర మ లే అవుట్లు, ప్లాట్లు జిల్లాలో ఎన్ని ఉన్నాయి, ఎక్కడెక్కడ ఉన్నాయి, ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న యజమా నులు ఎక్కడెక్కడ ఉన్నారనేది గుర్తించి నిబంధనల ప్రకారం ఉన్న వాటికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచిం చారు. అందుకు అనుసరించాల్సిన మెళకువలు, నిబంధన లను సిబ్బందికి అవగాహన కల్పించారు. సమావేశంలో కమి షనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి, సిబ్బంది ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

మండల స్థాయి క్రీడల్లో పాల్గొన్న బాల బాలికలు

కొత్తకోట, సెప్టెంబర్ 12 : పట్టణంలోని మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఎంఈవోలు కృష్ణయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతోపాటు శరీర దృఢ త్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ప్రధానంగా బాలికలు అంత ర్జాయ స్థాయిలో రాణించడం దేశానికి గర్వకారణమన్నారు. అండర్-14 విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీ లను నిర్వహించారు. వాలీబాల్ పోటీల్లో బాలికల విభా గంలో అమడబాకుల పాఠశాలకు మొదటి బహుమతి, రెండో బహుమతి కొత్తకోట పిపుల్స్ స్కూల్, అదే విభా గంలో బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తకోట, రెండో బహుమతి అమడబాకుల, కబడ్డీలో బాలికల విభాగంలో మొదటి బహుమతి పాలెం ఉన్నత పాఠశాల, రెండో బహు మతి మోడల్ స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. బాలుర విభాగంలో వీపనగండ్ల గురుకుల, రెండో బహుమతి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తకోట, ఖోఖోలో వీపనగండ్ల గురుకుల మొదటి బహుమతి, రెండో బహుమతి ఆర్‌బీవీ ఆర్ పాఠశాలలు గెలుపొందినట్లు ఎం ఈవో తెలిపారు. బహుమతి ప్రదానం జిల్లా సెక్టోరియల్ అధికారి యుగేందర్, పీఈటీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు సూర చంద్రశేఖర్, ప్రధా నోపాధ్యాయులు నిర్మలాదేవి అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నారాయణమ్మ, ప్రధానోపాధ్యాయులు, వ్యాయా మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఏచూరి' ఆశయాలను కొనసాగిస్తాం

• సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

వనపర్తి, సెప్టెంబర్ 12(నమస్తే తెలంగాణ): సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం మరణం పా ర్టీకి తీరని లోటని, ఆయన ఆశయాలను కొన సాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, సీనియర్ నాయ కుడు న్యాయవాది వనగంటి నాగేశ్వర్ అన్నారు. ఏచూరి మరణంతో గురువారం అంబేద్కర్ చౌరస్తా నుంచి రాజీవ్ చౌరస్తా వరకు సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ మద్రాస్‌లో తెలుగు కుటుంబంలో పుట్టిన సీతారాం బాల్యమంతా హైదరాబాద్‌లోనే గడిచిందని, మెట్రిక్‌లేషన్ అనంతరం ఢిల్లీకి వెళ్లి సీబీ ఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక ర్‌గా ఏచూరి నిలిచారన్నారు. బీఏతోపాటు జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టాపొందారన్నారు. విద్యార్థి దశ నుంచే పార్టీ అనుబంధ సంఘాల ద్వారా పార్టీని బలోపేతం చేశా రని,1984లో సీపీఎం కేంద్ర కమిటీలోకి వెళ్లిన ఏచూరి, పొలిట్ సభ్యుడిగా పనిచేశారన్నారు.2015, 2018, 2021 లో జరిగిన మహాసభల ద్వారా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికవుతూ వచ్చారన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్త డంలో ఏచూరి ముందువరుసలో నిలిచారని జబ్బార్, నాగే శ్వర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పుట్ట ఆంజనేయులు, గోపి, బాల్‌రెడ్డి, రాజు, ఆంజనేయు లు, లక్ష్మి, కృష్ణయ్య, రమేశ్, రాములు, ఉమా పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

ఉండవెల్లిలో ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు

వనపర్తి రాజీవ్ చౌరస్తాలో సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ఉండవెల్లి, సెప్టెంబర్ 12 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు సీతారాం ఏచూరి మృతి చెందడంతో ఆ పార్టీ నాయకులు గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మద్దిలేటి, వెంకటేశ్ మా ట్లాడుతూ సీతారాం ఏచూరి మృతి బాధాకరమని ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. కార్యక్రమంలో వివి ధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్,సెప్టెంబర్12: సీపీఎం జాతీయ ప్రధాన కార్య దర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరనిలోటని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్, నాయకులు సూర్య వంశం రాము అన్నారు. గురువారం మండలంలోని బుసి రెడ్డిపల్లిలో సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు మస్తాన్, జగన్, విష్ణు, శ్రీకృష్ణ, భాను తదితరులు పాల్గొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింత, సెప్టెంబర్ 12: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పేదలకు తీరనిలోటని సీపీఎం జిల్లా నాయకులు అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పలు వీధు ల్లో వారు సీపీఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఎర్రజెండాను అవగతం చేసి మాట్లాడారు.

ఆరోపణలు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలి

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 12 : ఎమ్మెల్యే నిరంతరం మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై ఆరోపణలు చేయడమే పని గా పెట్టుకున్నారని, నిందలు మాని అభివృద్ధిపై దృష్టి సా రించాలని బీఆర్ఎస్ నాయకుడు నందిమల్ల అశోక్ అన్నా రు. ఈడీ, సీఐడీలతో విచారణ చేపిస్తామని ప్రగల్భాలు పలికి నిరంతరం ఆరోపణలతోనే కాలం గడుపుతున్నారని విమర్శించారు. రాజకీయాలపై ఎలాంటి అవగాహన లేని నాయకులు కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తోపాటు తులం బంగారం, రైతుబంధు, మహిళలకు రూ.2500నగదు, వృద్ధులు, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్‌తోపాటు నగర అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

ధరూరు, సెప్టెంబర్ 12 : జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు విద్యార్థులు ముందుండా లని డ్రగ్ అడిక్షన్ వలంటరీ కృష్ణ అన్నారు. మహిళా శిశు వికలాం గుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని జెడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్య నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువగా యువత మత్తు పదార్థాలైన పొగాకు, గంజాయి, కొకైన్ వంటి దురలవాట్లకు బానిసై భవిష్యత్‌ను అంధకారం చేసుకుంటున్నారన్నారు. మాద కద్రవ్యా లకు అలవాటుపడిన వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చి మాన్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ప్రతాపరెడ్డి, ఆర్డీఎస్ విద్యాలత, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం

గద్వాల రూరల్, సెప్టెంబర్12 : క్రీడలు శారీరక,మాన సిక వికాసానికి దోహదపడుతాయని జిల్లా క్రీడల శాఖ అధి కారి బీఎస్.ఆనంద్ అన్నారు. గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్ అసోసియే షన్ ఆధ్వ ర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు గురువారం నిర్వ హించారు. అండర్ 14,16,18,20 విభాగాల్లో 100, 200, 600 మీటర్ల పరుగుపందెంతోపాటు లాంగ్ జంప్, షాట్‌పుట్, హైజంప్, జావెలిం గ్‌తో పోటీలు బాల బాలి కలకు నిర్వహించారు. ఆయా పోటీల్లో ప్రతిభ చూపిన 30మంది క్రీడాకారులను ఈనెల19,20 తేదీల్లో ఉస్మా నియా యూనివర్సిటీలో జరిగే పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జితేందర్, బీసన్న, కృష్ణయ్య, నర్సింహరాజు, మోహన్ మురళి, ఆనంద్, ఆంజనేయులు, సతీశ్, అశోక్, గణేశ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 12 : సామాజిక మాధ్యమా ల్లో ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని ఎమ్మెల్యే అనుచరులు, కాంగ్రెస్ కార్య కర్తలు ఎస్సై శ్రీనివాస్‌ను కోరారు. జిల్లా కేంద్రంలోని టౌ న్ ఎస్సైకి గురువారం వారు ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా